సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
గురువారం, జూన్ 06, 2024
డిజిటల్

మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినందుకు నైతికంగా రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి వైదొలగాలని బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పాలనకు రెఫరెండమని.. 14 సీట్లు తప్పకుండా గెలుస్తామని ఆ పార్టీ నేతలు చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. ప్రధాని మోదీ రాజీనామా చేసి తప్పుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.. కానీ సీఎం సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ ఓడిపోయినందుకు రేవంత్ రెడ్డి పదవికి రాజీనామా చేయాలన్నారు.

**రేవంత్‌రెడ్డి మాటలు విడ్డూరం..**

బీఆర్ఎస్ ఆత్మబలిదానం చేసుకొని బీజేపీని గెలిపించిందని రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పాలమూరులో కాంగ్రెస్ ఓడిపోతే అభివృద్ధి జరగదని హెచ్చరించారని మండిపడ్డారు. అక్కడ ముఖ్యమంత్రే అభ్యర్థిలా వ్యవహరించారని విమర్శించారు. కొంతమంది నేతలు కర్ణాటక నుంచి వచ్చి డబ్బులు పంచారని... అయినప్పటికీ తన గెలుపును ఆపలేకపోయారన్నారు.

**కేంద్రంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి..**

బీజేపీకి పది సీట్లు వస్తాయనుకుంటే ఎనిమిది మాత్రమే వచ్చాయన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ మోదీ అభివృద్ధి నినాదం వెళ్లిందన్నారు. కానీ తమను ఓడించేందుకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు.. రిజర్వేషన్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

- తెలంగాణ ప్రభ, హైదరాబాద్



# సీఎం పదవి నుంచి
# వైదొలగాలి
## డీకే అరుణ

- 14 సీట్లు వస్తాయని.. తమ పాలనకు రెఫరెండమని రేవంత్‌రెడ్డి చెప్పారు
- పాలమూరులో కాంగ్రెస్ ఓడిపోయినందుకు రాజీనామా చేయాలి

2 లో

## గ్రూప్ -1 పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ పూజారి గౌతమి




సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్ : 99854 44342

# గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## అదనపు కలెక్టర్ పూజారి గౌతమి





**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** టీజీపీఎస్సీ ఆదేశాలకు అనుగుణంగా గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని చీఫ్ సూపర్ ఇండెంట్లు, అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ పై చీఫ్ సూపర్ ఇండెంట్లు, అబ్జర్వర్లతో సమీక్ష సమావేశం బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం లో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. పరీక్షా సెంటర్లలో కావలసిన అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, సీటింగ్ అరేంజ్మెంట్, దివ్యాంగులకు కావలసిన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇన్విజిలేటర్లకు పకడ్బందీ శిక్షణ ఇచ్చి పరీక్ష రోజు ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని, ఓఎంఆర్ షీట్స్ జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సమయపాలన పాటించాలని బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు నియమించుకొని వారికి శిక్షణ ఇప్పించి వారిచే 100% అటెండెన్స్ నమోదు అయ్యేట్లుగా చూడాలని ఆదేశించారు. చీఫ్ సూపర్డెంట్లు ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని ఇన్విజిలేటర్లను లాటరీ సిస్టంలో సెలెక్ట్ చేయాలని సూచించారు. పరీక్ష సెంటర్లో ఒక్క చీఫ్ సూపర్ ఇంటెండెంట్ తప్ప ఎవరు కూడా సెల్ ఫోన్ వాడకూడదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్లో అలాట్మెంట్ చేయాలని వారికి కావలసిన సదుపాయాలను చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ వడ్లూరి శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ మధు రాజేష్, 30 మంది చీఫ్ సూపర్డెంట్లు అబ్జర్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలు గెలిచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు.




## గ్రీన్ చాంపియన్ అవార్డు అందుకున్న బట్టు తిరుపతి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం "టిజిపిసిబి గ్రీన్ చాంపియన్" అవార్డుకు ఎంపిక కాగా, బుధవారం హైదరాబాద్ లోని ఓ కార్యక్రమంలో టిజిపిసిబి ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి ఏ.వాణీ ప్రసాద్ ఐఏఎస్ చేతుల మీదుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బి.తిరుపతి గ్రీన్ చాంపియన్ అవార్డును అందుకున్నారు.



## మన్భూమ్ యాజమాన్యం మొండివైఖరి వీడాలి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గాజులరామరం డివిజన్ పరిధిలో పరికిచెరువు ఆనుకొని ఉన్న స్థలం ఎఫ్‌టీఎల్‌లో అక్రమంగా నిర్మాణం చేపట్టడమే కాకుండా నిర్మాణం చేసిన సెంట్రింగ్ కార్మికులకు డబ్బులు ఇవ్వకుండా మేము చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని దౌర్జన్యం చెయ్యడం అన్యాయమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. వెంటనే వారికి రావాల్సిన బకాయిల చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులు మన్భూమ్ నిర్మాణం ఎదురుగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. సెంట్రింగ్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు కార్మికులకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కోశాధికారి సదానంద్, భవన నిర్మాణ నాయకులు పాల్గొన్నారు.

## జోరుగా ప్రచారం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : సిరిసిల్ల కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా 10వ డివిజన్ లో అభ్యర్థులు వలస హరిణి చంద్రశేఖర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఈ ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడనుంది. 10, 12 డివిజన్లలో రెండు డివిజనన్లు మహిళలకు కేటాయించగా, మహిళలు ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిణి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. కొబ్బరికాయ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. బ్యాంక్ అభివృద్ధికి ఎల్లవేళాలా కృషి చేస్తానని తెలిపారు.**





## వేములవాడ రాజన్నకు కాంగ్రెస్ నాయకుల మొక్కులు

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో స్వామివారికి అభిషేకం చేయించి కోడిమొక్కులు చెల్లించుకున్నారు. ఈ 10న మానుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలపోచయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు జమాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు తట్ల వీరేశం, ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్, కుమార్, మీడియా సెల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# రేవంత్‌వి అర్థంలేని మాటలు

- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్
- ఇండియా కూటమి అధికారం చేపడుతుందని వెకిలి మాటలు
- కేంద్రంలో ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుంది
- మోదీని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించారు
- సొంత సీటు మల్కాజ్‌గిరి, సొంత నియోజకవర్గం పాలమూరులో రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పారు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** చంద్రబాబు, నితీశ్‌ను కలుస్తామని.. ఇండి కూటమి అధికారం చేపడుతుందని రేవంత్ రెడ్డి అర్థంలేని వెకిలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, నితీశ్ బీజేపీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.అలాంటప్పుడు వారిని కలుస్తామని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ... రేవంత్ ఎన్ని ప్రగల్భాలు పలికినా భంగపాటు తప్పలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఎంపీ ఎన్నికలకు బీజేపీకి ఓట్లు 22శాతం పెరిగితే.. కాంగ్రెస్‌కి ఒక్క శాతం కూడా పెరగలేదన్నారు. రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఐదేళ్లు పాలన కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు.. వారంతట వారు కొట్లాట పెట్టుకొని పడిపోతే మేమేం చేస్తామని వ్యాఖ్యనించారు. ప్రజలకు నచ్చకపోతే బండకేసి కొడతాదని చెప్పారు. తెలంగాణ ప్రజలు మా మీద పెట్టిన నమ్మకం విశ్వాసం ఒమ్ముకానివ్వబోమని ఈటల స్పష్టం చేశారు.

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి బీజేపీయే ప్రత్యామ్నాయమని ఓటర్లు తీర్పు చెప్పారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో యావత్ తెలంగాణ మోదీ మూడోసారి ప్రధాని కావాలని బీజేపీకి ఓటు వేశారన్నారు. బీజేపీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించారన్నారు. సొంత నియోజకవర్గ ప్రజలే గట్టిగా బుద్ధి చెప్పారు.. అసెంబ్లీ కంటే.. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకు 35శాతానికి పెరిగిందన్నారు. మల్కాజ్‌గిరి తన సీటు.. మహబూబ్ నగర్ తన సొంత నియోజకవర్గమని విర్రవీగిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ రెండు నియోజకవర్గాల ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ప్రజలతో సీఎం ఛీకొట్టించుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే వెంటపడి పని చేయిస్తామన్నారు. స్వాతంత్ర్య భారత చరిత్రలో నెహ్రూ తర్వాత మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపడుతోంది మోదీ మాత్రమే అన్నారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది కేసీఆర్ మీద వ్యతిరేకతతో కానీ వారి బలం కాదన్నారు. కాంగ్రెస్ కి బలమే ఉంటే ఎందుకో మల్కాజ్ గిరి, మహబూబ్ నగర్ గెలవలేకపోయారని నిలదీశారు. ఈ సమావేశంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే హరీశ్, మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, శేఖర్ జీ, ఓఎస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, అందె బాబన్న, నారాయణ రెడ్డి, సుధాకర్ గాండే తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వైఫల్యాలే బీజేపీకి ఎక్కువ సీట్లు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలే బీజేపీకి ఎక్కువ సీట్లు తెచ్చి పెట్టాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్.. బీజేపీకి ఓట్లు పోలరైజ్ కాలేదన్నారు. బీఆర్ఎస్ కు ఎక్కడ డిపాజిట్లు కోల్పోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాజకీయ ఐక్యత లేదని చెప్పారు. కాంగ్రెస్ వామపక్షాలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ వారికి కాంగ్రెస్ టికెట్లు ఇచ్చి తప్పు చేసిందన్నారు. ఎక్కడైతే బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చారో వాళ్లే ఓడిపోయారంటూ ఆరోపించారు.

### క్రికెట్ ఆడుతుండగా గుండెపోటు

## యువకుడు మృతి



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** వేసవి సెలవుల్లో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడటానికి వెళ్లిన యువకుడు శవంగా తిరిగి వచ్చాడు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా కేంద్రం గౌతం నగర్ లో తీవ్ర విషాదం నెలకొంది. విజయ్ అనే యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. నగరంలోని అమ్మ వెంచర్ లో స్నేహితులతో కలిసి విజయ్ క్రికెట్ ఆడుతుండగా.. గుండెపోటు వచ్చింది. దీంతో గమనించిన తోటి స్నేహితులు వెంటనే ఆస్పత్రికి తరలించే లోపు విజయ్ మృతి చెందాడు. దీంతో.. తన కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తన కొడుకు మృతిని తట్టుకోలేక తల్లిదండ్రులు తీవ్రంగా రోధిస్తున్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరుపున ఆసియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ రవిసింగ్ బిందాల్ ఆధ్వర్యంలో శ్రీ ఓంప్రకాష్ బిందాల్ స్మారక పవర్ లిఫ్టింగ్ పోటీలలో కుత్బుల్లాపూర్‌కి చెందిన వారియర్ ఫిట్నెస్ జిమ్ కోచ్ బత్తిన కృష్ణ చైతన్య గౌడ్ కాంస్య పతకం సాధించారు.

## పీఎంపీ క్లినిక్స్ సెంటర్లను తనిఖీ


**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండలంలోని ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో ఎత్తోండ, కొత్తపల్లి గ్రామాలలో తిరుగుతూ పిఎంపి క్లినిక్స్ తోపాటు ఇండ్లను సందర్శించి ప్రథమ చికిత్స అందించే సిబ్బంది వివరాలు సేకరించారు. వారు నిర్వర్తిస్తున్న క్లినిక్స్ పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రమీల, లలిత, సరోజ పాల్గొన్నారు.






## సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో పట్టణంలో 5 వేల ఓట్లు, నియోజకవర్గంలో 33వేల ఓట్ల మెజారిటీ అందించిన ప్రజలకు బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం వెనుక ప్రతి కార్యకర్తలు కష్టపడ్డ తీరును కొనియడారు. నియోజకవర్గం నుంచి బీజేపీకి ఓటు బ్యాంకు 93000 వేల మార్కును దాటించి, పట్టణంలో 5వేల పైచిలుకు మెజారిటీ సాధించిన ప్రతి బూత్ అధ్యక్షుడికి, శక్తి కేంద్ర ఇంచార్జ్ లకు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు పెరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఫుల్ టైమర్ పార్టీకి 24/7 సమయం కేటాయించి కష్టపడిన రాగుల రాజుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమలవాసు, కస్తూరి లక్ష్మినారాయణ, తులసి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, గుద్దేటి రాజేందర్,కంటం ఉదయ్, పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు ఏళ్ళల నారాయణ రెడ్డి, దళిత మోర్చ అధ్యక్షులు బెక్కం అశోక్, బూత్ అధ్యక్షులు పత్తి సురేష్, దుర్గ ప్రసాద్, తైదల ప్రశాంత్, అక్మల్, చిట్యాల రాజేందర్, వాసం లోకేష్, గుండేటి శివ, కొండ నవీన్, మూల్క మణిరాజ్, నరేష్ , బీజేపీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్లలో టీడీపీ సంబరాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కానీ విని ఎరగని పెద్ద మెజారిటీతో గెలుపొంది, నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో హర్షనీయమని కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు కలిసి సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి అనంతరం స్వీట్లు, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గజ్జల్లి రాజ గణేష్, ఎండి రఫీ ఉద్దీన్, కటుకం మహాదేవ్, డాక్టర్ బాదం మోహన్, బాలే మారుతి, అంజయ్య, సిద్దు, ఎండి ఆసిఫ్, శంకర్, రాజేష్ ,చిల్వేరి మహేశ్వరి ,బి విజయ, ఎల్ రాణి, కే దివ్య ,లలిత, సదుమసుల శాంత, జ్యోతి, లలితకుమారి పాల్గొన్నారు.



## న్యాయవాదిగా

# చిరుత భామ

చిరుత, యంగిస్తాన్ వంటి చిత్రాలలో మంచి క్రేజ్ సంపాదించుకున్ననేహా శర్మ బాలీవుడ్ తో పాటు టాలీవుడ్‌లోనూ గుర్తింపు పొందింది. ఆమె కాంగ్రెస్ నాయకుడు అజిత్ శర్మ కుమార్తె. నేహా సినీ పరిశ్రమలో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకుంది. సోషల్ మీడియాలో పెద్ద ఫాలోయింగ్ ఆమె సొంతం. ఇన్‌స్టాగ్రామ్‌లో 21 మిలియన్ల మంది ఫాలోవర్లతో నేహా సోషల్ మీడియాలో టాప్ లో ఉంది. నేహా శర్మ ఇన్‌స్టాగ్రామ్ ఫొటోలు ఆమె రోజువారీ జీవితం, తెరవెనుక క్షణాల కలబోత. ఆమె ఆధునిక చిక్ దుస్తులను ధరించినా, సాంప్రదాయ భారతీయ దుస్తులు ధరించినా, ఆమె ఎప్పుడూ తన ఫొటోలను అభిమానులతో షేర్ చేసుకుంటుంది. ఇటీవల ఆమె తన వ్యక్తిగత జీవితంలోని మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ అందించిన ఫొటోలు అభిమానులకు మత్తెక్కించాయి. తన ఇన్‌స్టాగ్రామ్ ఫొటోలలో నేహా స్టైలిష్ వైట్ స్విమ్‌సూట్ ధరించి పూల్ డేని ఎంజాయ్ చేస్తూ కనిపించింది. ఆమె 2007లో తెలుగు చలనచిత్రం చిరుత, 2010లో క్రూక్‌తో హిందీలో అరంగేట్రం చేసింది. నేహా క్యా సూపర్ కూల్ హై హమ్‌లో తన పాత్రతో బాగా గుర్తింపు తెచ్చుకున్నది. ఆమె తన్హాజీ: ది అన్‌సంగ్ వారియర్, యమ్లా పగ్లా దీవానా 2, తుమ్ బిన్ 2, ముబారకన్ వంటి ప్రముఖ సినిమాల్లో కూడా కీలకంగా నటించింది. పీయూష్ మిశ్రా, అక్షయ్ ఒబెరాయ్ వంటి నటులతో కలిసి సాహిర్ రజా దర్శకత్వం వహించిన అక్రమ 3 సిరీస్‌లో ఆమె కనిపించనుంది. ఈ ధారావాహికలో న్యాయవాది నిహారిక సింగ్ ఆమె పాత్ర. సిరీస్ అంతా ఆ పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఆమె ఢిల్లీలో అత్యున్నత న్యాయ అధికారి కావాలనే లక్ష్యంతో ఉంటుంది.

